**ఇరాన్ అధ్యక్షుడి నుంచి ప్రధాన మంత్రి టెలిఫోన్ కాల్ అందుకున్నారు**

జూన్ 22, 2025

ఈ రోజు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇరాన్ అధ్యక్షుడు గౌరవనీయులైన శ్రీ మసౌద్ పెజెష్కియాన్ నుండి టెలిఫోన్ కాల్ అందుకున్నారు.

2. అధ్యక్షుడు పెజెష్కియాన్ ప్రధానమంత్రికి తమ దేశంలో పరిస్థితిని పూర్తిగా వివరించారు మరియు ఈ ప్రాంతంలో ప్రస్తుత పరిస్థితి, ముఖ్యంగా ఇరాన్ మరియు ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న సంఘర్షణ పై తన దృక్పథాన్ని పంచుకున్నారు.

3. ఇటీవలి ఉద్రిక్తతల పై ప్రధాన మంత్రి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. భారతదేశం శాంతి మరియు మానవత్వం పక్షంగా నిలుస్తుందని ప్రధాన మంత్రి తెలిపారు. ఈ సందర్భంలో, ఇక ముందు చేపట్టాల్సిన తక్షణ ఉద్రిక్తత నివారణ చర్యలు, చర్చలు మరియు దౌత్యం కొనసాగించాల్సిన అవసరాన్ని ప్రధాన మంత్రి నొక్కిచెప్పారు.  ప్రాంతీయ శాంతి, భద్రత మరియు స్థిరత్వం యొక్క శీఘ్ర పునరుద్ధరణ కోసం భారతదేశం యొక్క మద్దతును ఆయన పునరుద్ఘాటించారు.

4. భారతీయ పౌరులకు రక్షణ కలిపించి మరియు సురక్షితంగా స్వదేశానికి తిరిగి పంపడానికి నిరంతర మద్దతు అందించడం పట్ల అధ్యక్షుడు పెజెష్కియాన్‌కు ప్రధాన మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.  వాణిజ్యం, ఆర్థిక సహకారం, సైన్స్ & టెక్నాలజీ మరియు ప్రజల మధ్య పరస్పర సంబంధాలతో సహా వివిధ రంగాలలో ద్వైపాక్షిక సహకారాన్ని బలోపేతం చేసేలా చర్యలు కొనసాగించడానికి ఇరు నేతలు తమ ఉమ్మడి నిబద్ధతను పునరుద్ఘాటించారు.

5. వారు సంప్రదింపులు కొనసాగించడానికి అంగీకరించారు.

న్యూ ఢిల్లీ

జూన్ 22, 2025